RNI NO.:APTEL/2018/77811

https://aksharakrishna.live.com

# అక్షర కృష్ణ

తెలుగు దినపత్రిక

AKSHKARAKRISHNA TELUGUDAILY



విజయవాడ సంపుటి: 06 సంచిక :260 ఆదివారం 8-2-2026 ఎడిటర్ : పగడాల నాగేశ్వరరావు , బ్యూరో చీఫ్ కె.ఎస్.ఎన్.ఆర్.శర్మ పేజీలు 8 వెలరూ. 2/-

Circulated at :Krishna, Guntur, Prakasam, East Godavari, West Godavari, Ananthapuramm, Kurnool, Nellore, Chittoor, cudapah, Visakhapatnam, Vizianagaram, Srikakulam

# క్వాంటం వ్యాలీతో ప్రపంచ టెక్ మ్యాప్ లోకి అమరావతి

- అమెరికాలో సిలికాన్ వ్యాలీ..అమరావతిలో క్వాంటం వ్యాలీ
- 2026 డిసెంబర్ నుంచి క్వాంటం కంప్యూటర్ కార్యకలాపాలు
- ఆన్ లైన్ క్వాంటం క్లౌడ్ సర్వీసెస్ ను అందుబాటులోకి తెచ్చిన టీసీఎస్
- పరిశోధనలు, ఆవిష్కరణలకు ఐబీఎం ఇన్నోవేషన్ సెంటర్
- క్వాంటం నిపుణుల శిక్షణకు వైసర్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్
- ఏప్రిల్ 14 నుంచి ఎస్ఆర్ఎం క్యాంపస్ లో 2 క్వాంటం కంప్యూటర్లతో రిఫరెన్స్ ఫెసిలిటీ
- క్వాంటం రంగంలో పరిశోధనలకు 15 కంపెనీల ఎంఓయూలు
- గన్నవరం మేధా టవర్స్ నుంచి పని ప్రారంభించిన 20 కంపెనీలు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి క్వాంటం వ్యాలీ భవన నిర్మాణాలకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- క్వాంటం హ్యాకథాన్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా చెక్కులు అందించిన సీఎం, కేంద్ర మంత్రి







అమరావతి, ఫిబ్రవరి 07: అక్షర కృష్ణ

క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ తో ప్రపంచ టెక్ మ్యాప్ లోకి అమరావతి అడుగుపెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐటీ కంపెనీలతో అమెరికా సిలికాన్ వ్యాలీగా మారితే ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంతో అమరావతి క్వాంటం వ్యాలీగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి అమరావతి క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. రాజధానిలోని ఉద్దండ రాయుని పాలెం వద్ద సీఆర్డీఏ కేటాయించిన 50 ఎకరాల భూమిలో క్వాంటం వ్యాలీ టవర్స్ నిర్మితం కానున్నాయి. దేశంలో తొలి 133 క్యూబిట్ క్వాంటం సిస్టమ్స్ 2 తోకూడిన అమరావతి క్యాంటం కంప్యూటర్ సెంటర్ ను ను ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు ఏర్పాటు చేయనున్నాయి. క్వాంటం కంప్యూటింగ్ సహా, కమ్యూనికేషన్స్, క్వాంటం సెన్సార్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్ కేర్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ మారనుంది. క్వాంటం కంప్యూటర్ భవనాల శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ“అమరావతి, ఆంధ్రప్రదేశ్ తో పాటు భారత్ కు కూడా ఇదో చారిత్రాత్మక రోజు. క్వాంటం వ్యాలీ భవనాలతో పాటు గ్లోబల్ క్వాంటం రివల్యూషన్ లో భాగమైన నిపుణుల తయారీకి కూడా ఇది పునాది. ఐక్య రాజ్యసమితి కూడా ఈ ఏడాదిని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీగా ప్రకటించింది. ఇది క్వాంటం ట్రాన్సిషన్ మూమెంట్ గా ఇది నిలిచిపోతుందని భావిస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక సామర్థ్యాలు పెరుగుతున్న నేపథ్యంలో క్వాంటం టెక్నాలజీ ఓ కీలకమైన ముందడుగు. వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకోలేక పోయింది. కానీ ఐటీ విప్లవంలో మనం ముందడుగు వేశాం. గతంలో హైదరాబాద్ లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి హైటెక్ సిటీ ప్రారంభించాం. అది ఓ గేమ్ చేంజర్ గా మారి ఫలితాలను ఇస్తోంది. హైటెక్ సిటీ తరహాలోనే క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని మారుస్తాం. భారత్ లో ఏర్పాటు చేస్తున్న తొలి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ను కలకాలం గుర్తించుకుంటాం. సాంకేతిక విప్లవాన్ని ఆచరించే ప్రధాని నరేంద్ర మోదీ కూడా బీఎస్ఎన్ ఎల్ 4 స్టాగ్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సాంకేతికత ద్వారా 6 జీ కమ్యూనికేషన్ కూడా సాధ్యం అవుతుంది. ఇదే తరహాలో భారత్ నుంచి వేర్వేరు ఉత్పత్తులను ప్రపంచానికి అందించాలని ఆకాంక్షిస్తున్నాను. వచ్చే 30 -40 ఏళ్లలో ఆచరణలోకి వచ్చే అంశాలపై నేనెప్పుడూ ఆలోచన చేస్తాను. దానికి అనుగుణంగానే ప్రణాళికలు ఉంటాయి. టెక్నాలజీని అంది పుచ్చుకున్న దేశమే భవిష్యత్తులో అభివృద్ధి సాధిస్తుంది. క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలకు కేంద్రంగా ఏపీ మారుతుంది. అని ముఖ్యమంత్రి అన్నారు.

### అమరావతి క్వాంటంలో క్వాంటం ఎకోసిస్టం

క్వాంటం డిజైన్స్, క్వాంటం ఉత్పత్తులు, ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ కు అమరావతి కేంద్రం అవుతుంది. డిఫెన్స్, హెల్త్ కేర్, ఎనర్జీ , ఫైనాన్స్, క్లైమాట్ మోడలింగ్ కు అమరావతి క్వాంటం వ్యాలీలో పరిశోధనలు, ఆవిష్కరణలు జరుగుతాయి. ఇప్పటి వరకూ అంతా అమెరికాలోని సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడేవారు ఇక నుంచి అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుకుంటారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని నిర్మాణం చేస్తున్నాం. దీనికి ఇక్కడున్న రైతులే ప్రధాన భాగస్వాములు. ఓ గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ గా అమరావతి తయారవుతుంది. ప్రపంచ శ్రేణి క్వాంటం టెక్నాలజీ నగరంగా అమరావతి మారుతుంది. భారత్ లోని మొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. సాంకేతికతను అందిపుచ్చుకున్న వ్యక్తిగా ప్రధాని మోదీ నేషనల్ క్వాంటం మిషన్ ను తీసుకువచ్చారు. దానిని ఏపీ అందిపుచ్చుకుంది. ఆలోచన చేసిన అతి తక్కువ సమయంలోనే ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలు క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. 2026 డిసెంబరు నుంచి ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. క్వాంటం కంప్యూటర్ల తయారీ కోసం కూడా మా ప్రయత్నాలు ప్రారంభించాం. క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను దేశానికి, ప్రపంచానికి తయారు చేసి ఎగుమతులు చేసే ఆలోచన చేస్తున్నాం. ఏప్రిల్ 14న ఇంటర్నేషనల్ క్వాంటం డే రోజున 2 స్వదేశీ క్వాంటం కంప్యూటర్లను రెఫరెన్సు ఫెసిలిటీ గా ఎస్ఆర్ఎం నుంచి ప్రారంభించ బోతున్నాం.క్వాంటం ద్వారా చేసిన ఆవిష్కరణలు నోబెల్ ప్రైజ్ సాధిస్తే రూ.100 కోట్ల నజరానా ఇస్తామని ప్రకటించాం. యువ మేధావులు అంతా దీనిపై పరిశోధనలు చేయాలని పిలుపునిస్తున్నాను. 2030 నాటికి 2.5 లక్షల మంది క్వాంటం నిపుణులు అవసరం అవుతారని అంచనా వేస్తున్నారు. వైసర్ సంస్థ ద్వారా క్వాంటం కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు పిలుపునిస్తే 50 వేల మంది నేర్చుకుంటున్నారు. ఐఐటీ మద్రాస్ అడ్వాన్స్డ్ క్వాంటమ్ కోర్సులు అందించినప్పుడు దేశవ్యాప్తంగా 2.08 లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారు. వారిలో 1.04 లక్షల మంది ఏపీకి చెందిన వారే. దశల వారీగా 35 లక్షల మందికి క్వాంటంలో శిక్షణ ఇచ్చేందుకు వైజర్ సంస్థ ముందుకు వచ్చింది. క్వాంటం ఏఐ, సైబర్ సెక్యూరిటీలో ప్రపంచ వ్యాప్తంగా 50 లక్షల మందికి శిక్షణ ఇచ్చేందుకు ఐబీఎం ముందుకు వచ్చింది. అందులో 10 లక్షల మంది ఏపీకి చెందిన యువతకు శిక్షణ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాం.

### త్వరలో ఏఐ లివింగ్ ల్యాబ్ యూనివర్సిటీ

మైక్రోసాఫ్ట్ కూడా కొన్ని పాఠశాలలను దత్తత తీసుకుని శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపడుతోంది. ఐఎస్ బీ తరహాలోనే ఏఐ లివింగ్ ల్యాబ్ యూనివర్సిటీని ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నాం. ఏఐ, క్వాంటం ఏఐ లో కోర్సులు అందించేలా అమరావతిలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. తొలుత మేధా టవర్స్ లో దీనిని ప్రారంభించి ఆ తర్వాత అమరావతికి తరలిస్తాం. ప్రజలకు ఏఐ లాంటి సాంకేతికత ప్రయోజనం అందాలన్నదే మా ఆలోచన. ఔషదాల ఆవిష్కరణ, వ్యక్తిగత ఆరోగ్యం, వాతవరణ అంచనాలు, క్రాప్ ప్లానింగ్, వాటర్ మేనేజ్మెంట్, పంట ఉత్పత్తులు ఇలా వివిధ అంశాలను అంచనా వేసి సలహాలు అందిస్తాం. అవేర్ ద్వారా ఇప్పటికే ఈ రకమైన సేవలను అందిస్తున్నాం. క్వాంటం ద్వారా మరింత వేగంగా అందించ గలుగుతాం. క్వాంటంతో కూడిన లాజిస్టిక్స్ కారణంగా వ్యయం తగ్గుతుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వినియోగించటం వల్ల రిస్క్ తగ్గుతుంది. సైబర్ సెక్యూరిటీ కూడా పెరుగుతుంది. విద్యుత్ ఉత్పత్తి రంగంలోనూ దీని వినియోగం ద్వారా అతి తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి, పంపిణీ సాధ్యం అవుతుంది. నేషనల్ గ్రిడ్, క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్ లో ఈ సాంకేతికత అత్యుత్తమ ఫలితాలను ఇస్తుందని భావిస్తున్నాను. కుప్పంలోని ఓ 7 తరగతి విద్యార్థి ఏఐ సాంకేతికత ద్వారా బీపీ లాంటి వ్యాధులను గుర్తించేలా యాప్ తయారు చేశారు.ఏపీలోని విద్యార్థులంతా ఏఐ అల్గారిథమ్స్ లో శిక్షణ పొందాలని ఆకాంక్షిస్తున్నాను. ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఒక్కటే కాదు, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్, సెమీ కండక్టర్స్ ఉత్పత్తి లాంటి అంశాల్లో ఇప్పటికే ముందడుగు వేశాం. అమరావతి డీప్ టెక్నాలజీ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పరిశ్రమల్ని, విద్యా రంగాన్ని, విద్యార్థులకు పిలుపునిస్తున్నాను. ప్రపంచశ్రేణి ప్రమాణాలతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ భారత క్వాంటమ్ భవిష్యత్తుని నిర్దేశించే ప్రదేశంగా మారుతుంది. క్వాంటం వేగంతో నిర్ణయాలు తీసుకుంటాం. అదే వేగంతో పనులు జరిగేలా చూస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### వ్యాలీ కంటే ముందే క్వాంటం సర్వీసెస్



అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం కంటే ముందే కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయి. ఆన్ లైన్ ద్వారా క్వాంటం క్లౌడ్ సర్వీసెస్ ను టీసీఎస్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ హారిక్ విన్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థలు పరిశోధకులకు క్వాంటం క్లౌడ్ సర్వీసెస్ అందుబాటులోకి వస్తాయని ఆ సంస్థ ప్రకటించింది. పరిశోధనలు, ఆవిష్కరణలకు వీలుగా ఐబీఎం ఆధ్వర్యంలోని క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ను కూడా సీఎం, కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. క్వాంటం నిపుణులను తయారు చేసేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా వైసర్ సంస్థ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను కూడా ఇరువురు నేతలు ప్రారంభించారు. దశలవారీగా 35 లక్షల మందికి క్వాంటంలో శిక్షణ ఇవ్వనున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 14 తేదీన ఇంటర్నేషనల్ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్ లో 2 స్వదేశీ క్వాంటం కంప్యూటర్లతో క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ ప్రారంభం కానుంది. అనంతరం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ లు బహుమతులు అందించారు. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ర్యాండమ్ నెంబర్ జనరేషన్, కీ డిస్ట్రిబ్యూషన్, క్వాంటం ఆప్టిమైజేషన్ థీమ్ లతో ఏపీ ఉన్నత విద్యామండలి ఈ హ్యాకథాన్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్, టీసీఎస్ సీటీఓ హారిక్, ఎల్ అండ్ టీ డైరెక్టర్ సతీష్ కుమార్, ఐఐటీ చెన్నై , తిరుపతి ప్రొఫెసర్లు కామకోటి, సత్యనారాయణ సహా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.



### మేధా టవర్స్ నుంచి క్వాంటం వ్యాలీ కార్యకలాపాలు

క్వాంటం టెక్నాలజీలో దేశానికి మార్గదర్శిగా నిలిచేలా అమరావతి నుంచి క్వాంటం కార్యకలాపాలను 20 కంపెనీలు ప్రారంభించాయి. క్వాంటం వ్యాలీ భవన నిర్మాణాలు అందుబాటులోకి వచ్చే లోగా తాత్కాలికంగా గన్నవరంలోని మేధా టవర్స్ నుంచి 20 కి పైగా కంపెనీలు పని ప్రారంభించాయి. క్యూబీట్స్, సైబ్రానెక్స్, క్యూసీ లాయెర్వోయన్స్, పీడబ్ల్యూసీ, క్వాంటం ఏఐ గ్లోబల్, క్యూబిటెక్, క్వాన్ ఫ్లూయెన్స్, క్యూబిట్ ఫోర్స్, 42 ల్యాబ్స్, సినర్జీ క్వాంటం, క్వింద్రా, వైసర్, పీక్యూ స్టేషన్, ట్రైక్వాంటా, ఎల్ అండ్ టీఐ మైండ్ ట్రీ, ఐబీఎం, టీసీఎస్, నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ ల్యాబరేటరీస్ తదితర సంస్థలు 149 మందితో ఈ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. మేడ్ ఇన్ ఇండియా క్వాంటం ప్రాసెసర్ల అభివృద్ధి, క్వాంటం సెక్యూరిటీ, డ్రగ్ డిస్కవరీ, బ్యాంకులకు పోస్ట్ క్వాంటం రెడీనెస్, క్వాంటం ఆల్గరిథమ్స్ వంటి వాటిపై ఈ కంపెనీలు దృష్టి పెట్టనున్నాయి.

### క్వాంటంరంగంలో పెట్టుబడులకు 15 సంస్థల ఒప్పందాలు

అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఎకోసిస్టంలో భాగస్వామ్యం అయ్యేందుకు సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. తద్వారా క్వాంటమ్ కంప్యూటింగ్, అల్గారిథమ్స్, సాఫ్ట్వేర్, హార్డ్వేర్, సెక్యూరిటీ, క్వాంటం సెన్సింగ్, క్వాంటం బయో ఫౌండ్రీ రంగాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు రానున్నాయి. ఐక్యూ లీప్, ట్రై క్వాంటా ల్యాబ్స్, క్యూబిట్ ఫోర్స్, ఎస్ఆర్ఎం, క్వాంట్ ఫోకస్ ల్యాబ్స్ సహా పలు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి.అత్యధికంగా క్వాంటం హార్డ్వేర్ అభివృద్ధికి 6 సంస్థలతో అవగాహనా ఒప్పందం కుదిరింది. ఎంవోయూలతో రాష్ట్రం నుంచే క్వాంటం సెన్సింగ్ రంగంలో ప్రత్యేక పరిశోధనలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడింది. హెల్త్కేర్ అప్లికేషన్లు, డిఫెన్స్, ఏరోస్పేస్ అవసరాలకు స్వదేశీ క్వాంటమ్ టెక్నాలజీకి రూపకల్పన చేసే అవకాశం కలుగనుంది. నేషనల్ క్వాంటమ్ మిషన్కు అనుగుణంగా హార్డ్వేర్, శాటిలైట్ ఆధారిత క్వాంటమ్ సెక్యూర్ కమ్యూనికేషన్ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంది. అమరావతిలో క్వాంటమ్ రిఫరెన్స్ - రీసెర్చ్ ఫెసిలిటీ ఏర్పాటుతో పాటు యువతకు దక్కనున్న క్వాంటమ్ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అమలు చేసేందుకు వీలు కలుగనుంది.

# భారతదేశానికి

## నమ్మకం అతిపెద్ద ఆస్తి..



### మలేషియా నుంచి

ఇండియా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2 రోజుల పర్యటన కోసం శనివారం నాడు మలేషియా చేరుకున్నారు. కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనను మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వయంగా స్వాగతించారు.తన సొంత కారులో ప్రధాని మోదీని తీసుకెళ్లారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.మలేషియాలోని భారతీయ సంతతికి చెందిన వారిని ఉద్దేశించి మాతృ భాషలో పలకరించిన ప్రధాని మోదీ. వణ్ణక్కం, నమస్కారం.. బాగున్నారా అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ప్రారంభించారు. దీంతో ఒక్కసారిగా ‘మోదీ, మోదీ‘ అనే నినాదాలు

2

## దేశస్వాతంత్ర్యానంతరం తొలిసారి...

# పాలుట్ల తండాల్లో సోలార్ వెలుగులు

- సాంప్రదాయ విద్యుత్ దూరంగా ఉన్న గిరిజన తండాలకు మోక్షం
- రూ.2.86 కోట్లతో 611 కుటుంబాలకు ఉచితంగా సోలార్ పరికరాలు
- ఒక్కో కుటుంబానికి ఫ్యాన్లు, 5 ఎల్ఈడీ లైట్లు, మొబైల్ చార్జింగ్ సాకెట్
- ఆఫ్ గ్రిడ్ సోలార్ గృహ విద్యుద్దీకరణ పథకం ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

యర్రగొండపాలెం: అక్షర కృష్ణ

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల గిరిజన తండాలు జనావాసాల నుంచి సుమారు 60 కిమీ దూరంలో ఉంటాయి. అక్కడి గిరిజనులను చేరుకోవాలంటే నల్లమల్ల అడవుల్లో 3 గంటలు ప్రయాణం చేయాల్సిందే. దశాబ్దాల తరబడి వారు కనీసం సాంప్రదాయ విద్యుత్ కు కూడా నోచుకోలేదు. అక్కడక్కడా కనిపించే సోలార్ విద్యుత్ వెలుగులతో.. అరకొర వసతులతో అక్కడి ప్రజలు జీవనం గడిపేవారు. ఆ గిరిజన తండాల్లో వెలుగులు నింపాలనే ఓ వ్యక్తి తాపత్రయం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను కదిలించింది. గతంలో యర్రగొండపాలెం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దృష్టికి ఆ వ్యక్తి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి... గిరిజనుల విద్యుత్ లేమి విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మంచి పనులను ప్రోత్సహించడంలో ముందుండే సీఎం... ఆఫ్ గ్రిడ్ సోలార్ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీనితో పాలుట్ల గిరిజన తండాల్లోని సుమారు 611 కుటుంబాలలో సోలార్ వెలుగులు నింపాయి. సుమారు రూ.2.86 కోట్ల వ్యయంతో ప్రతీ ఇంటికి ఒక ఫ్యాను, 5 ఎల్ఈడీ లైట్లు, మొబైల్ ఫోన్ చార్జింగ్ సాకెట్ ను మంత్రి గొట్టిపాటి తండా వాసులకు శుక్రవారం రాత్రి అందజేశారు.

### మూడు గంటల ప్రయాణించి....

### ఆతిథ్యాన్ని స్వీకరించి...

రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ఆరు గిరిజన తండా గ్రామాలను చేరుకోవడానికి మంత్రి గొట్టిపాటి, ఆయన బృందం మూడు గంటలు ప్రయాణించారు. అక్కడి చేరుకున్న మంత్రి బృందానికి గిరిజనులు వారి సంస్కృతీ, సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. సోలార్ బ్యాటరీ స్టోరేజ్ వసతి కల్పించిన



పలు ఇళ్లను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సందర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు వారి పిల్లల చదువులు, జీవన విధానం గురించి వారి మాటల్లోనే విన్నారు. గిరిజనులతో మమేకమై వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎన్నికల సమయంలో మినహా కనీసం తండాల వైపు ఎవరూ చూడని పరిస్థితుల్లో మంత్రి గొట్టిపాటి చర్యలకు చెంచు గూడేలకు చెందిన గిరిజనులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గిరిజనులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

# భారతదేశానికి

## నమ్మకం అతిపెద్ద ఆస్తి..

(మొదటిపేజీ తరువాయి )

వేదిక అంతటా వినిపించాయి. "మలేషియాకు రావడం ద్వారా నేను నా వాగ్దానాన్ని నెరవేర్చుకున్నాను. మలేషియాలో భారతదేశం పట్ల చాలా గౌరవం, ప్రేమ ఉంది. 2026లో నా తొలి పర్యటన మలేషియా" అని ఆయన అన్నారు. భారతీయులు, తమిళ పాటలు ఇక్కడ బాగా ప్రాచుర్యం పొందాయని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇటీవల ప్రధాని మోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో మలేషియా గురించి కూడా ప్రస్తావించారు. మలేషియాలోని 500 పాఠశాలలు భారతదేశ భాషలలో బోధిస్తాయి. భారతదేశం - మలేషియా సంస్కృతులు చాలా పురాతనమైనవి. తమిళ సంస్కృతి ప్రపంచవ్యాప్తమని ఆయన అన్నారు. మన ఉపాధ్యక్షుడు డాక్టర్ సిపి రాధాకృష్ణన్, మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, మన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వంటి అనేక మంది ప్రముఖ నాయకులు తమిళనాడు నుండివచ్చారని గర్వంగా చెప్పగలను అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మలేషియాతో భారతదేశ సంబంధం ఇప్పుడు కొత్త శిఖరాలకు చేరుకుందని ప్రధాని మోదీ అన్నారు. గత సంవత్సరం, మలేషియా ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం న్యూఢిల్లీ సందర్శించినప్పుడు, భారత్ - మలేషియా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గణనీయంగా బలోపేతం చేసుకున్నాయి. భారతదేశం విజయం మలేషియా విజయం. రెండు దేశాలు ఒకరి విజయాన్ని మరొకరు జరుపుకుంటున్నాయి. భారతదేశం-మలేషియా విజయం ఆసియా విజయమని ఆయన అన్నారు. భారతదేశ ఖ్యా× త్వరలో మలేషియాకు వస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. విమానాశ్రయాల నుండి ఆధునిక వందే భారత్ రైళ్ల అభివృద్ధి వరకు గత దశాబ్దంలో భారతదేశం అపూర్వమైన వృద్ధిని సాధించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారతదేశం త్వరలో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దీంతో పాటు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్-పర్యావరణ వ్యవస్థను కూడా సృష్టిస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ నెట్‌వర్క్‌గా భారతదేశం మారుతుందని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇటీవలి కాలంలో భారతదేశం యుఎఇ, ఒమన్, న్యూజిలాండ్, యురేషియా, యూరోపియన్ యూనియన్, అమెరికాలతో ప్రధాన వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే నమ్మకమైన వాణిజ్య భాగస్వామిగా మారిందని ఆయన అన్నారు. నమ్మకం భారతదేశానికి అతిపెద్ద ఆస్తి. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సృష్టించగలరా లేదా, తమ కలలను సాకారం చేసుకుంటారా లేదా, తమ తీర్మానాలను నెరవేర్చుకోగలరా అని ఆయన భారతీయ సమాజాన్ని అడిగారు. దీనిపై ప్రజలు ఆయనతో ఏకీభవించారు. ఎన్నారైలు మనకు పెద్ద ఆస్తి అని ఆయన అన్నారు. మలేషియాలో కొత్త కాన్సులేట్‌ను ప్రారంభిస్తామని ప్రధాని మోదీ అన్నారు. దీనివల్ల భారతీయ ప్రవాసుల ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. నేడు భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ కేంద్రంగా మారిందని ఆయన వెల్లడించారు. కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘన స్వాగతం లభించింది. మలేషియా ప్రధాని ఆయనను ఆలింగనం చేసుకుని ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఇద్దరు నాయకులు ఒకే కారులో వేదికకు బయలుదేరారు. మలేషియా చేరుకున్న తర్వాత ప్రధాన మంత్రి మోదీ తన మొదటి పోస్ట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆయన ట్విట్టర్‌లో, 'కౌలాలంపూర్ చేరుకున్నాను. విమానాశ్రయంలో నా స్నేహితుడు ప్రధాన మంత్రి అన్వర్ ఇబ్రహీం నాకు ఇచ్చిన ఆత్మీయ స్వాగతం నన్ను ఎంతో కదిలించింది. మీతో సంభాషించడానికి, భారతదేశం - మలేషియా మధ్య స్నేహ బంధాలను మరింత బలోపేతం చేయడానికి నేను ఎదురు చూస్తున్నాను.' అని రాశారు. కౌలాలంపూర్ చేరుకున్న ప్రధానమంత్రికి ఘన స్వాగతం లభించింది. ఆయన వచ్చిన వెంటనే 'మోదీ, మోదీ!' నినాదాలు మార్మోగాయి. ఇది ఆయన మలేషియాకు మూడవ పర్యటన. మలేషియా మొత్తం జనాభాలో దాదాపు 9 శాతం మంది ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 3 మిలియన్ల మంది భారతీయ సమాజ సభ్యులు అక్కడ నివసిస్తున్నారు. మలేషియాను 'మినీ ఇండియా' అని కూడా పిలుస్తారు. ప్రధానమంత్రి మోదీని స్వాగతించడానికి కౌలాలంపూర్ వీధుల్లో మోదీ పోస్టర్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. మలేషియా - భారతదేశం మధ్య స్నేహం, ప్రధానికి మోదీకి హృదయపూర్వక స్వాగతం తెలుపుతూ.. ప్రతిచోటా భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే, భారత్ మలేషియా రెండూ ~~~~ సభ్యులుగా ఉన్నారు. మలేషియా ప్రధానమంత్రి ఇబ్రహీం ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ కౌలాలంపూర్ చేరుకున్నారు

# దేశస్వాతంత్ర్యానంతరం తొలిసారి... పాలుట్ల తండాల్లో సోలార్ వెలుగులు

(మొదటిపేజీ తరువాయి )

గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఇందులో భాగంగానే పాలుట్ల తండాలలోని 611 కుటుంబాలకు సోలార్ బ్యాటరీ స్టోరేజ్ సౌకర్యం కల్పించామని అన్నారు. రాత్రి అయితే చీకట్లు నిండే ఈ గిరిజన తండాల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపిందన్నారు. పాలుట్లకు వచ్చే సమయంలో రోడ్డు బాగా లేదని తమకు ప్రయాణానికి మూడు గంటలు పట్టిందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఈ ప్రాంతం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉండటంతో రోడ్డు వేయడానికి ఉన్న అవకాశాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న కొందరు రైతులు బావుల నుంచి డీజిల్ ఇంజన్ల ద్వారా పొలాలకు నీటి సరఫరా చేసుకుంటుండటంతో ఎక్కువ ఖర్చు అవుతోందని, అలాంటి వారికి సోలార్ ద్వారానే మోటార్లు పని చేసేలా ఉండే అవకాశాలని పరిశీలించాలని మంత్రి గొట్టిపాటికి విజ్ఞప్తి





చేశారు. తండాల్లో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయాలని తండా వాసులు అడిగినట్లు పేర్కొన్నారు. వీటన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి ఏ విధంగా మంచి చేయాలో ఆలోచిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అదే విధంగా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తో పాటు పలువురు కూటమి నేతలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు జాతర:ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ

బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో అభివృద్ధి పనుల జాతర: సీసీ రోడ్డుకు శంకుస్థాపన మరియు ఎంపీఫ్స్ గోడౌన్‌ను ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుబాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులే లక్ష్యంగా బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. ఇందులో భాగంగా బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో ఎన్.ఆర్.జి.ఎస్ నిదులతో నిర్మించనున్న నూతన సీసీ రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అప్పికట్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో నూతనంగా నిర్మించిన ఎంపీఫ్స్ (మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్) గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅప్పికట్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంపీఫ్స్ గోడౌన్ వల్ల ఈ ప్రాంత రైతులకు తమ ఉత్పత్తులను భద్రపరుచుకోవడానికి ఎంతో మేలు జరుగుతుందని, తద్వారా రైతులకు గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా పూండ్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి, గ్రామంలో రవాణా ఇబ్బందులు



లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో కూడి ఉండాలని, ఎక్కడా జాప్యం జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, పంచాయతీ రాజ్ అధికారులు, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల పట్ల గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి ఘనస్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు.

# హైస్కూల్ విధ్యార్థులకు పరికరాలు అందజేత





కదిరి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ

కదిరి రూరల్ మండలం కాళసముద్రం హైస్కూల్ లో పనిచేయు టీచర్ దుర్గం క్రిష్ణవేణి తన కుమారుడు పుట్టినరోజు సందర్భముగా స్కూల్ లోని 202 మంది విద్యార్థులకు వ్రైటింగ్ ప్యాడ్స్, కంపార్సు పెట్టెలు ప్రతి విద్యార్థికి ఉచితముగా అందజేసినారు. ఈ సందర్భముగా టీచర్లు మాట్లాడుచూ...క్రిష్ణవేణి కి విధ్యార్థులకు పాఠాలను వినూత్నమైన భోదనతో చేయడమే కాకుండా, వారికి కావలసిన అవసరాలను ఎప్పటికప్పుడు తీరుస్తున్నదని, అందుకే ఆమేకు ఇప్పటికే మూడు సార్లు ఉత్తమ టీచర్ అవార్డులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భముగా క్రిష్ణవేణి భర్త ఆర్టీసీ రిటైర్డు అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ పాల్గోని పిల్లలు వస్తువులను పంచారు. ఈ కార్యక్రములో ఇన్-చార్జి ప్రధానోపాధ్యాయులు బికారి బేగ్, మునేనాయక్, శేఖర్ రెడ్డి, చలపతి, రాంబాబు, సాయి, అనిత, లావణ్య, అరుణరేఖ,మునేనాయక్, తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భముగా క్రిష్ణవేణి దంపతులకు స్కూల్ యజమాన్యం సన్మానం చేసినారు

# బలమైన భవిష్యత్తుకి పునాది వేసిన బడ్జెట్

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.







- రాజకీయాలు కాదు.. భవిష్యత్ ముఖ్యం.
- మరో ఇరవై ఏళ్ళు 7% వృద్ధి రేటుతో దేశం.
- కీలక రంగాల్లో ఏపీకి అధిక కేటాయింపులు శుభసూచకం.
- విశ్వ బంధువుగా భారత్.. అంతర్జాతీయ వేదికపై హుందాతనాన్ని చూపుతున్న మోదీ.
- విమాన విడి భాగాలపై పన్ను సడలింపుతో తయారీ రంగంలో విప్లవాత్మక అభివృద్ధి.

అక్షర కృష్ణ ఫిబ్రవరి 07 : రాజకీయాలు, రాష్ట్రాల ఎన్నికలు దృష్టిలో లేకుండా.. 140 కోట్ల మంది భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తాజా బడ్జెట్ ను ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. శనివారం నాడు రాజమండ్రి నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి నాయకులతో కలసి ఆయన పాల్గొన్నారు. దేశ భవిష్యత్ ను అద్భుతంగా తీర్చిదిద్దే విధంగా తాజా బడ్జెట్ ను రూపొందించారని అన్నారు.

2014 కు ముందు మోదీ ప్రధాని కాక మునుపు బలహీన దేశమనే చిన్న అప్రతిష్ఠ ను మనం మోసేవాళ్ళమని.. నేడు ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపిన ఘనత ప్రధాని మోదీకి దక్కుతుందని రామ్మోహన్ నాయుడు అన్నారు. డిజిటల్ ఇండియా, యువతకు భాగస్వామ్యం నేపథ్యాలుగా తాజా బడ్జెట్ రూపకల్పన జరిగిందని.. దేశంలోని ప్రతీ పౌరునికి ఫలితం దక్కాలనే ఉద్దేశంతోనే బడ్జెట్ కూర్పును నిర్మలా సీతారామన్ చేశారని అన్నారు.

21 వ శతాబ్దంలోని నాలుగు భాగాల్లో.. రెండవ పార్శ్వం లోకి అడుగుపెడుతున్న సంధర్భంలో తొలి బడ్జెట్ ఇది అని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. ఈ బడ్జెట్ ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడానికి బలమైన అడుగులు వేయొచ్చని అన్నారు. వరుసగా 9 సంవత్సరాలు ఒక మహిళ బడ్జెట్ ను ప్రవేశపెట్టడం ఒక రికార్డు అయితే.. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే నిధులు అనే అపవాదును ఈ తొమ్మిదేళ్లు ఆమె ఎక్కడా చూపలేదని కితాబిచ్చారు. 7% వృద్ధి రేటుతో ప్రస్తుతం భారత్ అభివృద్ధి చెందుతోందని.. మరొక్క ఇరవై ఏళ్ళు కూడా ఇవే గణాంకాలు కొనసాగుతాయని ఐ.ఎం.ఎఫ్ నివేదికలు కూడా స్పష్టం చేస్తున్నట్టు తెలిపారు. అమెరికా, చైనా వంటి దేశాల్లో కూడా ఈ వృద్ధి రేటు కేవలం 2,3 శాతమే ఉన్నట్టు గుర్తు చేశారు. రెట్టింపు వేగంతో అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో.. భవిష్యత్ లో తయారీ రంగం కీలకంగా మారనుందని అన్నారు. ఇందులో మేక్ ఇన్ ఇండియా నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని అధిక నిధుల కేటాయింపు తాజా బడ్జెట్ లో జరిగినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. రేర్ ఎర్త్ కారిడార్ ను అభివృద్ధి చెయ్యడం ద్వారా.. దిగుమతులను తగ్గించి.. దేశంలోనే సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్ డివైస్ లను తక్కువ ఖర్చుతో తయారు చేయొచ్చని అన్నారు. బయో ఫార్మా ఇండస్ట్రీలకు అధిక నిధులు కేటాయింపు చేసి.. అందులో ట్రైనింగ్, స్కిల్లింగ్ రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. హెల్త్ సర్వీసెస్, ఐటీ సెక్టార్ లలో నిపుణులను ప్రపంచానికి 10% అందించే స్థాయికి భారత్ వెళ్లేలా.. తాజా బడ్జెట్ ప్రోత్సాహకంగా ఉందని అన్నారు. గతంలోనే సెమీ కండక్టర్ల తయారీకి ప్రోత్సాహం అందించిన కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్.. సెమీ కండక్టర్ల ఉత్పత్తి దేశాలు అరుగుదుగా ఉండగా.. అందులో భారత దేశాన్ని చేర్చారని అభినందనలు తెలియజేశారు. ఐటీ రంగం వృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దూకుడు ప్రదర్శిస్తోందని, ఏ.ఐ హబ్, క్లౌడ్ సర్వీసెస్, డాటా సెంటర్ హబ్స్ తో బలమైన అడుగులు ఆంధ్రప్రదేశ్ వేస్తోందని కితాబిచ్చారుప్రభుత్వాలు ఇన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నా వాటిని వినియోగించుకోవాలనే ఆలోచన యువతకు ప్రధానంగా రావాలని కోరారు. యువత పారిశ్రామికవేత్తలు గా మారాలని పిలుపునిచ్చారు. ఎమ్.ఎస్.ఎం.ఈ, డిఫెన్స్ రంగాలకు సైతం తాజా బడ్జెట్ లో ఘనమైన కేటాయింపులు జరిగాయని అన్నారు. ఒకప్పుడు డిఫెన్స్ యంత్రాలను దిగుమతి చేసుకొనేవాళ్ళమని.. నేడు ఇతరులపై ఆధారపడకుండా.. బలమైన డిఫెన్స్ వ్యవస్థను నిర్మించుకున్నామని అన్నారు. ఉగ్రదాడికి సమాధానం ఇచ్చిన ఆపరేషన్ సింధూర్ నే.. మన ప్రతిభకు నిదర్శనంగా మారిందని గుర్తు చేశారు. విశ్వ బంధువుగా భారత్ నిలిచిందని, యు.కే, యూఎస్, ఈ.ఎఫ్.టి.ఏ, ఈ.యూ దేశాలతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లు చేసుకుంటుండటం ఇందుకు అద్దం పడుతోందని అన్నారు. అసాధ్యం అనుకున్న యూఎస్ఏ తో ఒప్పందాన్ని.. మనకు లాభం ఉండే రంగాల్లో అగ్రిమెంట్లు చేసుకుంటూ.. తనదైన హుందాతనాన్ని మోదీ చూపారని గుర్తు చేశారు. దేశ అభివృద్ధి.. రవాణా వ్యవస్థపై ఆధారపడి ఉందని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.. రైల్వేలు, ఎయిర్పోర్ట్, పోర్ట్, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం అధిక నిధుల కేటాయింపు జరిగిందని అన్నారు. 7 హైస్పీడ్ రైలు కారిడార్లు మంజూరు కాగా.. అందులో రెండు ఆంధ్రప్రదేశ్ మీదుగా వెళుతుండటం శుభసూచకం అని అన్నారు. బుల్లెట్ రైలు గురించి అవహేళన చేసిన వారంతా అవాక్కయ్యేలా.. త్వరలో అహ్మదాబాద్, ముంబై మార్గంలో బుల్లెట్ రైలు నడవనుందని అన్నారు.మహిళల కోసం విశేషంగా కేటాయింపులు జరిగాయని.. జిల్లాకు ఒక బాలికల హాస్టల్.. చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. పౌర విమానయాన వ్యవస్థకు సైతం బలమైన భవిష్యత్ కు సూచనగా కేటాయింపులు జరిగినట్టు గుర్తు చేశారు. ఏభై రోజులకు ఒక ఎయిర్పోర్ట్ చొప్పున్న నిర్మించుకుని వెళ్తున్నామని.. 2047 నాటికి 350 విమానాశ్రయాలను దేశంలో విస్తరిస్తామని అన్నారు. ఉడన్ పథకం ద్వారా.. ప్రాంతీయ కనెక్టివిటీ నీ మెరుగుపరిచామని.. విమాన విడిభాగాలపై పన్ను సడలింపు కారణంగా.. విమాన తయారీ రంగం కూడా భవిష్యత్లో బలంగా విస్తరిస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. అదానీ - ఎంబ్రెర్ ఒప్పందం, రష్యన్ ఎస్.జే 100 ఒప్పందాలు.. తాజాగా పన్ను సడలింపు తో మరింత ప్రయోజనాన్ని పొందనున్నాయని అన్నారు.

సీ ప్లెయిన్ రంగానికి తాజా బడ్జెట్ లో కేటాయింపుల ద్వారా తీర ప్రాంతం అధికంగా ఉన్న కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, అండమాన్, లక్షద్వీప్ ప్రాంతాలు అధిక ప్రయోజనం చేకూరనుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వాటి ఫలితాలను రాబట్టుతామని తెలిపారు. ఫ్లైట్ లీజింగ్ ఇండస్ట్రీస్ కి పన్ను సడలింపు ఇవ్వడం పెద్ద ఊరటగా నిలిచిందని.. అదనంగా అనేక విమానాలు వచ్చే అవకాశం ఉన్నట్టు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో రేర్ ఎర్త్ కారిడార్ ఏర్పాటు, రైల్వేలో అధిక కేటాయింపులు, పోలవరం..అమరావతికి తోడ్పాటు, గ్రామీణ ప్రాంత రోడ్లకు 500 కోట్లు, పట్టణ త్రాగునీరుకు 800 కోట్లు కేటాయింపు ద్వారా మరింత వేగంగా స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన పోలవరం ను మళ్లీ గాడిలో పెట్టమని, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాటలో నిలిపామని, రైల్వే జోన్ ను సాధించి.. అభివృద్ధికి హద్దులు చెరిపినట్టు గుర్తు చేశారు. 20 నెలల కూటమి విజయాలు.. ఇలానే ఇరవై సంవత్సరాలు కొనసాగాలని.. మొక్కను పెంచి.. కసాయి వాడి చేతిలో పెట్టడం సరికాదని అన్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో సరైన నాయకత్వం బాధ్యత తీసుకుందని.. ప్రజలు వారిని ఉడుము పట్టు పట్టి నాయకత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో సమీక్ష సమావేశం: సమీక్షా లో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం ఆలయానికి విచ్చేసిన మంత్రి ఆనం కు ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు మంత్రి ఆనం ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి ఆశీర్వచనం అందించిన వేద పండితులు అనంతరం మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి ఆనం. భక్తుల క్యూలైన్ నిర్వహణ, దర్శన వేగవంతం, ప్రసాద పంపిణీ, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అదేశం ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, భక్తుల భద్రత కోసం పోలీసు శాఖతో సమన్వయం చేయాలని స్పష్టం. అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, ఫైర్ సేఫ్టీ చర్యలు సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖలను సూచించిన మంత్రి ఆనం నారాయణ రెడ్డి. మహిళలు, వృద్ధులు, దివ్యాంగ భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు కల్పించాలని మంత్రి అదేశం. సమీక్ష సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హరి జవహర్లాల్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ కొట్టె సాయి, కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి , తదితర ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.



**కదిరి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

కదిరి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు మరియు పట్టణానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 57,96,755.00 / చెక్కులను కదిరి పట్టణం ఆర్&బి వసతిగృహం నందు శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ స్వయంగా లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.కదిరి నియోజవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు 410 మందికి గాను 3,58,94,050 /- మూడు కోట్ల యాభై ఎనిమిది లక్షల తొంభై నాలుగు వేల యాభై రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.

## గనుల శాఖ సర్వేయర్ ఆస్తులు రూ.6 కోట్లు!



**ప్రకాశం, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

ప్రకాశం జిల్లా గనుల శాఖలో సర్వేయర్ పనిచేస్తున్న షేక్ అబ్దుల్ ఆసిఫ్ అక్రమాస్తుల కోటను ఏసీబీ అధికారులు బద్దలు కొట్టారు. నెల్లూరు, విజయవాడ, గుంటూరు సహా ఐదు ప్రాంతాల్లో ఏకకాలంలో జరిపిన దాడుల్లో సుమారు రూ.6 కోట్ల ఆస్తులను గుర్తించారు. ఇందులో 22 ఎకరాల వ్యవసాయ భూమి, రెండు ఫ్లాట్లు, 620 గ్రాముల బంగారం, అరకేజీ వెండి, లక్షలాది నగదు ఉన్నాయి.మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల విలువ ఇంకా భారీగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు

## కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కు స్వాగతం పలికిన ఎన్.ఎం.యు.నాయకులు





**కదిరి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

కడప జోన్ కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు గా పదోన్నతిపైన కోనసీమ నుండి వచ్చిన రాఘవకుమార్ ఈరోజు మొదటి సారిగా కదిరి డిపో ను సందర్శించినారు. ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనము అనంతరము కదిరి బస్టాండుకు విచ్చేసినారు. బస్టాండు నందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, బైరిశెట్టి,. రామక్రిష్ణ, సురేంద్ర, అజీజ్, ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ్, రవికుమార్, తదితరులు ఘనంగా స్వాగతము పలికి,పుష్పగుచ్చం అందజేసినారు. కదిరి డిపో సమస్యలను, బస్టాండులో ప్రయాణికులకు కావలసిన సౌకర్యములను తెలియజేసినారు. ఈ సందర్భముగా బస్టాండులోని స్టాల్స్, మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తము చేసినారు. ఇన్-చార్జి డిపో మేనేజరు రామకృష్ణ కు బస్టాండు లో ప్రయాణికుల సౌకర్యాల కల్పనపైన ఆదేశములు ఇచ్చినారు. ఈ కార్యక్రమములో శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్, హరిత, సివిల్ ఇంజనీరు అధికారులు సురేంద్ర బాబు, రాంబాబు, రిటైర్డు ఉద్యోగుల సంఘము హరిమోహన్, బాష, రహిమాన్ తదితరులు పాల్గోన్నారు.

# శ్రీకృష్ణ దేవరాయ విగ్రహ ఆవిష్కరణ



కదిరి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ

సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నంబుల పూలకుంట మండలం తిమ్మమ్మ మర్రిమాను (గూటిబైలు)కృష్ణ గ్రామంలో శ్రీ శ్రీ తిమ్మమాంబ బంధుగణ సేవా సమితి ఆధ్వర్యములో నిర్వహించిన ఆంధ్రబోజుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు, విజయనగర సామ్రాజ్యాధీశు డు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవమునకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ కృష్ణ దేవరాయల వారి విగ్రహాన్ని అవిశరించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ డావ యం.ఆర్. జయరాం ధర్మాధికారులు, యోగినారేయణ మఠం,శ్రీ క్షేత్రం, కైవారం, కర్ణాటక. నారాయణస్వామి రాయల్ గారురాష్ట్ర కాపునాడు అధ్యక్షులు,పెద్ద ఎత్తున బలిజ సంఘం బంధుగణ సభ్యులు ,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్' బిల్లును వెనక్కి తీసుకోవాలి :ఏఐఎస్ఎఫ్

కదిరి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ

కేంద్ర బడ్జెట్లో విద్యకు 10% నిధులు కేటాయించాలని కోరుతూ వేమారెడ్డి సర్కిల్ నందు ఏఐఎస్ఎఫ్ నిరసనఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర, విద్యా రంగంలో సంస్కరణల పేరిట కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్ 2025 బిల్లును వ్యతిరేకించాలని అన్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ ఈ బిల్లు ఉన్నత విద్యపై కేంద్రం నియంత్రణకు దారితీస్తుందని హెచ్చరించారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి కోసం ఏర్పడిన యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్సీటీఈలను రద్దు చేసి, వీటిని హెచ్ సీఐ పేరుతో ఒకే గొడుగు కిందకు తేవడంతో విద్య కేంద్రీకరణకు కేంద్రం పాల్పడుతోందని అన్నారు. విద్య కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ చేస్తూనే జ్ఞాన వ్యవస్థ పేరుతో హిందూత్వ అజెండాను అమలు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని, అందుకే ఈబిల్లును తిరస్కరించాలని అన్నారు. వికసిత్ భారత్ వినియమన్ పరిషత్ (నియంత్రణ), వికసిత్ భారత్ శిక్షా గుణవత్ పరిషత్ (అక్రిడిటేషన్), వికసిత్ భారత్ శిక్షా మానక్ పరిషత్ (ప్రమాణాలు) లౌకిక వ్యవస్థకు భిన్నంగా కార్పొరేట్లకు అనుగుణంగా ఉన్నాయన్నారు. ఇప్పటికే యూనివర్సిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లపై భాషా-ప్రాంతా-కులం పేరుతో దాడులు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు వర్సిటీలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలు వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం అంటూ



కార్పొరేట్ విద్యా సంస్థల బిల్లు తేవడంతో ఉన్నత విద్యకు చేటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, సూరి, కుళాయి, విగ్నేష్, సింహాచలం, మెహర్ బాబు, వేణు, మస్తాన్, ఆఫ్నాన్, సుధీర్ ,విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

### బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను సందర్శించిన

# కడప డిసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ

పాఠశాలలోని విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.బద్వేల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న సుమారు 500 మంది విద్యార్థుల కు కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్య నారాయణరెడ్డి మెటీరియల్ ను వితరణ చేసారు. ఈ సందర్భంగా సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాను కూడా ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని అని చెప్పు కొచ్చారు. మీరు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు.అలాగే మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులు ఇస్తానని వాగ్దానం చేసారు. పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు డిసిసి బ్యాంక్ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి నీ ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల హెడ్మాస్టర్ వెంకట సుబ్బారెడ్డి యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.మురళీకృష్ణ, కొండయ్య, సగిలి బాలయ్య, ఆర్.రమణ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,టీడీపీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్,గాజులపల్లి శంకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్,జయ రామి రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు,కొంకుల రాంబాబు బద్వేలు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు,అరవ శ్రీనివాస రెడ్డి,కల్లూరి దుగ్గి రెడ్డి,శంకర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,చిన్నప్ప రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలి:

## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

శనివారం సమత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై జిల్లా స్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం రూపొందించిన బాల్య వివాహ విముక్తి రథంను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ శ్యాం ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి భారతదేశంలో బాల్యవివాహాలు జరగకుండా చేసి బాల్య వివాహ రహిత భారతదేశాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ యుద్ధ ప్రాతిపదికన విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో సమత స్వచ్ఛంద సంస్థ ఈ ప్రచార రథము ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రచారం చేయడానికి సంకల్పించడం హర్షనీయం అన్నారు. భారత దేశంలో బాల్యవివాహాలు జరుగుతున్న రాష్ట్రాలలో మన రాష్ట్రం 6 వ స్థానంలో ఉంది. వీటిని తగ్గించి బాల్య వివాహరహిత శ్రీ సత్యసాయి జిల్లాగా అందరం కలిసి రూపొందించుకుందామని తెలిపారు. 18 సంవత్సరముల లోపు బాలికలను బడిలోనే ఉంచి చదువు కొనసాగించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా బాల్య వివాహం జరుగుతున్నట్లు ఎవరికైనా సమాచారము ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు, పోలీసు వారి 112 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని, అదేవిధంగా బాల్యవివాహాల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రత్యేకమైన రక్షణ యంత్రాంగాలు ఉన్నాయి. ఆ రక్షణ యంత్రాంగాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ బాల్యవివాహాలను నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా బాల్య వివాహ నిషేధ అధికారులను నియమించింది. ఆ అధికారులకు ప్రత్యేకమైన అధికారాలను కూడా ఇచ్చింది. అ అధికారులకు బాల్య వివాహ సమాచారాన్ని ఎక్కడికక్కడ తెలుపుతూ గణనీయంగా బాల్య వివాహాలు తగ్గించాలని పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీల మాట్లాడుతూ ఈ ప్రచార రథం సేవలను గ్రామస్థాయిలో అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రచార రథం ద్వారా ప్రజలందరూ అవగాహన పొంది బాల్యవివాహాలను నివారించి తద్వారా మాతా శిశు మరణాలను, టీనేజీ ప్రెగ్నెన్సీలను తగ్గించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న బాల్య వివాహ నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యుల గురించి అవగాహన కల్పించుకొని బాల్యవివాహాలు జరుగుతుంటే ఆ సమాచారాన్ని ఆ కమిటీ సభ్యులకు కూడా తెలపవచ్చు అని తెలిపారు. సమత స్వచ్ఛంద






సంస్థ డైరెక్టర్ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ మా సమత స్వచ్ఛంద సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా మరియు అన్నమయ్య జిల్లాలలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలల అక్రమ రవాణా, బాలలపై జరిగే అత్యాచారాల నివారణ కోసం పనిచేయడం జరుగుతున్నదని తెలిపారు. బాల్యవివాహరహిత భారతదేశ నిర్మాణంలో భాగంగా సమత స్వచ్ఛంద సంస్థ శ్రీ సత్యసాయి జిల్లాలో పురోహితులు, మౌల్వేలు, చర్చి పాస్టర్లు, డ్వాక్రా సంఘాలు, పెళ్లికి క్యాటరింగ్ చేసే వారికి, సప్లయర్స్ వారికి, ట్రైలర్లకు, గ్రామస్థాయి ప్రభుత్వ అధికారులకు, పాఠశాలలు, కళాశాలలలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై మరియు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి, అందులోని శిక్షల గురించి అవగాహన కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ సువర్ణ , డీఎస్పీ ఇందిర , ప్రభుత్వ వైద్యాధికారిణి మరియు వైద్య సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు, సెక్రటరీ వెంకటేశులు, మనోహర్ నాయుడు, ఉమా శంకర్ రెడ్డి, సమత స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్లు సునీత, శారద, కళావతి పాల్గొన్నారు.

# కడప నగరంలో నెలకొన్న సమస్యలను మున్సిపల్ యంత్రాంగం తక్షణమే పరిష్కరించాలి : రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల డిమాండ్




**కడప, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

కడప నగరాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ప్రెస్క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం ఆ వేదిక కన్వీనర్ పీ.వి. కుమారస్వామి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ కడప అభివృద్ధి వేదికకు కుమార స్వామి రెడ్డి కన్వీనర్ గా రామకృష్ణారెడ్డి కోకన్వీనర్ గా ఏర్పడిందన్నారు. కడప నగరంలో ఉన్న వివిధ సమస్యల పైన నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన అంశాల పైన చర్చించడానికి నగరంలో ఉన్న మేధావులు డాక్టర్లు ఇంజనీర్లు స్వచ్ఛంద సంస్థలు ఇతర సామాజిక సేవా భావం కలిగిన వారందరినీ ఆహ్వానించామన్నారు. కడప నగరం ఏర్పడి 20 ఏళ్లకు పైగా అయినా ఇంతవరకు మౌలిక సదుపాయాల కల్పన జరగలేదని అన్నారు అభివృద్ధి అసలు ఊసే లేదని అన్నారు. నగరం చాలా విస్తరించినా పార్కులు రెండు మాత్రమే ఉన్నాయని, ఇంకా చాలా పార్కులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు మంచినీరు అరకొరగా వస్తుందని స్వచ్ఛమైన నీరు అన్ని ప్రాంతాల వారికి అందించాలని అన్నారు. ఇంకా ఇతర అంశాల పైన చర్చించడానికి వివిధ రంగాలలో ఉన్న వారందరినీ ఆహ్వానించినట్లు చెప్పారు.కో కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విలీన ప్రాంతాలలో వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోతున్నాయని అండర్ డ్రైనేజీ స్కీము నిరుపయోగంగా ఉందని అన్నారు. పేద పిల్లలు రావడానికి పోవడానికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రిటైర్డ్ ఎంఈఓ నాగముని రెడ్డి మాట్లాడుతూ నగర సమస్యలు చాలా పెరిగాయన్నారు. మున్సిపాలిటీ ఆఫీస్ లో అవినీతి బాగా పెరిగిందని అన్నారు. కాంట్రాక్టర్లకు ఆదాయ వనరుగా మారింది తప్ప ప్రజలకు మేలు చేకూర్చేతగా ప్రణాళికలు లేవని అన్నారు. ఇందుకోసం వేదికకు కావలసినంత సహాయ సహకారాలు అందిస్తామని వేదిక ద్వారా అనేక సమస్యలను పరిష్కరించుకోవచ్చని అందరూ కలిసికట్టుగా రావాలని కోరారు. నీళ్లను ఇంకా రోజు ఇవ్వలేకపోతున్నారని రోజు మార్చి రోజు ఇవ్వడం ద్వారా అది కూడా అర్ధరాత్రి పూట ఇవ్వడం ద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు.
కవి రచయిత రాజారెడ్డి మాట్లాడుతూ విశ్వనాథపురం లో 300 ఇల్లు ఉన్న కాలనీలో రోడ్లు ఇంకా ఏర్పాటు చేయడం లేదని అక్కడ దగ్గరలో ఉన్న కళ్యాణమండపం దగ్గర నీళ్లు నిలిచి ప్రజలకు ఇబ్బందిగా ఉందని దానివల్ల దోమలు పెరుగుతున్నాయని అన్నారు ఎర్రముక్కపల్లి లో ఫుట్పాత్ పైన అనేక అంగళ్లు వెలిసి రోడ్డు ను చిన్నదిగా చేస్తున్నాయని దీని నివారణకు మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు సలావుద్దీన్ మాట్లాడుతూ రోడ్లంతా గుంతల మాయమై అనేకమంది యాక్సిడెంట్లకు గురవుతున్నారని ఆ గుంతలను పూడ్చే కార్యక్రమం కూడా మున్సిపాలిటీ చేయకపోవడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రీ జోన్ గా కడప మున్సిపాలిటీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నిర్మలాదేవి మాట్లాడుతూ దీనివలన పర్యావరణానికి చాలా నష్టం కలుగుతుందని ఏదైనా సమస్యలు ఉంటే మున్సిపాలిటీ నే కాకుండా డిస్టిక్ లీగల్ అథారిటీకి ఇస్తే వాళ్ళు తగు విధంగా ఆదేశాలు ఇస్తారని కూడా సలహా ఇచ్చారు. ప్రముఖ ప్రజా సేవకుడు గౌస్ పీర్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల జోక్యంతోనే పనులు జరుగుతున్నాయని, అధికారులు రాజకీయ నాయకులు ఒత్తిడికి లొంగిపోతున్నారని అన్నారు ఎస్బిఐ కాలనీలో రోడ్లు లేవని అన్ని గుంతల మయమై వర్షాకాలంలో అవి వంకలుగా మారిపోతున్నాయని అన్నారు దస్తగిరి పేట స్మశానం నీళ్లలో మునిగిపోతోందని అన్నారు. శవాలను అందులో ఎలా పూడుస్తారని ఆయన ప్రశ్నించారు అంబేద్కర్ భవనం కళాక్షేత్రం వంటి మున్సిపాలిటీ కార్పొరేషన్ భవనాలను ప్రజల కోసం కాకుండా వాటిని పెట్టుబడిదారులకు ఇచ్చి వ్యాపారం చేయాలని చూస్తోందని ఇది సరైంది కాదని వాటిని అభివృద్ధిపరిచి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెన్నా నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని వాటిని ఉపయోగించుకొని వేసవికాలంలో అందరికీ మంచినీళ్లను సరఫరా చేయొచ్చని అన్నారు. రాజకీయ నాయకులు ఇందులో ప్రవేశించకుండా కేవలం సమస్యల మీదనే మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.మాజీ కార్పొరేటర్ హరి నారాయణ మాట్లాడుతూ నగరావృద్ధికి అందర్నీ భాగస్వాములు చేయడం మంచిదన్నారు మున్సిపాలిటీ 17 కాంప్లెక్స్ కట్టి ఆదాయం పెంచుకోవడానికి అవకాశం ఉందన్నారు 166 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అందులో 130 ఎకరాలు అన్యాక్రాంతం అయిందని అన్నారు ఇంకా ఇప్పటికి 30 ఎకరాలు మిగిలి ఉందని దానిని జాగ్రత్త చేయాల్సిన అవసరం ఉందని దానిని ప్రజలకు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.రిటైర్డ్ అధికారి వీరబ్రహ్మం మాట్లాడుతూ విశ్వనాథపురం రైల్వే బ్రిడ్జి పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఇది విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. దీని పూర్తి చేయకపోతే తాను ఆమరణ నిరాహారదీక్షకైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు.
కొమ్మలపాటి దివాకర్ మాట్లాడుతూ రాజీవ్ పార్క్ దగ్గర ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉందని స్లమ్స్ డెవలప్మెంట్ చేయకుండా ఉన్నారని డ్రైనేజీ వ్యవస్థ చాలా అధ్వానంగా ఉందని అన్నారు. లక్ష్మీదేవి మాట్లాడుతూ పారంపల్లె మొదలైన చోట్ల చాలా సమస్యలు ఉన్నాయని కరెంటు స్థలం ఒరిగి ఉంది రేషన్ కార్డు లేవు వితంతువులకు పెన్షన్లు చెల్లించడం లేదు ఇవన్నీ కూడా సమస్యలేనని ఇవన్నీ మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకోవాలని అన్నారు. వాసు మాట్లాడుతూ పాత బస్టాండు కూలిపోయే దశలో ఉందని ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఉన్నాయని అన్నారు ప్రకృతి నగర్ దగ్గర రైల్వే బ్రిడ్జి దగ్గర చాలా రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు స్వచ్ఛంద సేవ నాయకులు వేణుగోపాల్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కట్టి చాలా ఏళ్లు అయిందని దాన్ని వినియోగంలోకి తీసుకు రాలేదని అన్నారు. దాంట్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని అన్నారు. గౌస్ నగర్ లో బీడీ కార్మికులు అధికంగా ఉన్నారని వారికి లంగ్స్ వ్యాధులు లాంటివి వస్తున్నాయని అన్నారు కట్టకింద హరిజనవాడలో సౌకర్యాలు కల్పించలేదని అన్నారు కమ్యూనిటీ టాయిలెట్స్ చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు పార్కులను అభివృద్ధి చేయడం లేదని అన్నారు
మల్లెల భాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏమిటో నిర్వచించాలని అన్నారు.కడప సిటీలో పబ్లిక్ ట్రాన్స్పోర్టేషన్ సిస్టం లేదని సిటీ బస్సులు లేవని అన్నారు. సంపులో వాటర్ని నింపి అవేమి క్లీన్ చేయకుండా ఉన్నందువల్ల అవి దుర్వాసనతో ఉన్నాయని అన్నారు . నీటిని శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు నాగరాజు పేటలో డ్రైనేజీ నీరు వాటర్ పైప్ లైన్లు,నీరు రెండు కలిసి విషపూరిత నీటిని సరఫరా చేస్తుందని అన్నారు రోడ్లు లేవు కాలువలు స్మశానవాటికలు అసలు లేవని ఇది పెద్ద సమస్య అని అన్నారు పసిపిల్లలకు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆస్పత్రులు మున్సిపల్ ఏరియాలో నిర్మించాలని అన్నారు విలువైన భూములను పాఠశాలలకు ఆరోగ్యానికి కేటాయించాలని అన్నారు రాజకీయ పార్టీలకు కేటాయించడం సరైనది కాదు అని అన్నారు
వచ్చే వేసవికాలంలో నీటి సమస్య ఎక్కువగా ఉంటుందని దాన్ని ఎప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పరిష్కరించాలని శివరామ్ అన్నారు. దోమలు పెరిగిపోతున్నాయని, దాన్ని నివారించాలని ఆయన అన్నారు కడప నగరంలో దాదాపు నాలుగు లక్షల జనాభా ఉందని అందులో 70000 కుటుంబాలు ఉన్నాయని లక్షకు పైగా వీధులు ఉన్నాయని సిఐటియు నాయకులు మనోహర్ అన్నారు. సింగపూర్ ఎస్బిఐ కాలనీ కోఆపరేటివ్ కాలనీ వంటి మధ్యతరగతి నివసించే ప్రదేశాలలో అపార్ట్మెంట్లో ఎక్కువగా వచ్చాయని అన్నారు. ప్రజల అవసరాలను మున్సిపల్ యంత్రాంగం తీర్చడం లేదని విమర్శించారు. కడప నగర అభివృద్ధి కోసం ప్రతిపాదనను చేపట్టాలని అన్నారు. కెవిపిఎస్ నాయకులు నరసింహ మాట్లాడుతూ బయట నుంచి వచ్చే ప్రజలు స్థానిక ప్రజలు టాయిలెట్స్ కోసం హాస్పిటల్స్ ను వెతుక్కుంటున్నారని అన్నారు చాలా వాటిని మరుగుదొడ్లను లాక్ చేశారని వాటిని బాగు చేసి వినియోగంలోకి తేవాలని అన్నారు .అమృత్ స్కీం కింద మంచినీళ్ల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని దాన్ని సద్వినియోగం చేసి ప్రజలకు మంచినీళ్లు అందించాలని అన్నారు గంజాయి మత్తులో పడిన యువతకు డి అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వెలుగులోకి వచ్చిన సమస్యలను క్రోడీకరించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన అవసరం సమావేశంలో పాల్గొన్న అందరూ ముక్తకంఠంతో కోరారు.

# ఆంధ్రభోజుడు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ శ్రీ కృష్ణ దేవరాయల వారి పరిపాలనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి":రాయల్ పీపుల్స్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్.





**కదిరి ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీ శ్రీ తిమ్మమాంబ బంధుగణ సమితి వారి ఆధ్వర్యంలో ఆంధ్రభోజుడు , విజయ నగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ కృష్ణ దేవరాయ వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తిరుమల శెట్టి రెడ్డి శేఖర్ రాయల్ గారు మాట్లాడుతూ " శ్రీ కృష్ణ దేవరాయల వారి ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని , నేటికీ శ్రీ కృష్ణ దేవరాయల వారి పరిపాలన గురించి మాట్లాడుకుంటున్నాం అంటే అందుకు ప్రధాన కారణం హైందవ ధర్మ పరిరక్షణ కోసం ఎన్నో దేవాలయాలను , చారిత్రాత్మక కట్టడాలను , శత్రు దుర్భేద్యమైన కోటలు , త్రాగునీరు , సాగు నీటి కోసం చెరువులను బావులను త్రవ్వించి కులాలకు మతాలకు వర్గాలకు అతీతంగా ఆయన చేసిన పరిపాలనే అందుకు నిరదర్శనం అటువంటి గొప్ప చక్రవర్తిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం చాలా బాధాకరం ఇప్పటికైనా శ్రీ కృష్ణ దేవరాయల వారి జయంతి వేడుకలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించ ఆయన పాలించిన రాయలేలిన సీమ రతనాల సీమ అన్నట్లుగా భవిష్యత్ తరాలకు అందించాలని కోరారు.గత ప్రభుత్వంలో తిమ్మమ్మ మర్రిమాను విషయంలో కొద్ది మంది తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం తిమ్మమ్మ బాల వీరయ్య దేవస్థానాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటాం అంటే రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరపున వారికి అండగా గ్రామస్థులు చేస్తున్న పోరాటానికి మద్దుగా నిలిచాం.అటువంటి వాతావరణం నుంచి శ్రీ కృష్ణ దేవరాయల వారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరుపుకొనే స్థితికి వచ్చినందుకు మేము తిమ్మమ్మ మర్రిమాను , గూటి బైలు , మేకల చెరువు గ్రామ ప్రజలను ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ శ్రీ తిమ్మమాంబ బంధుగణ సేవా సమితి అధ్యక్షులు శ్రీ గంగరాజు లేపాక్ష గామరియు కమిటీ సభ్యులను రాయల్ పీపుల్స్ ఫ్రంట్ తరపున అభినందిస్తున్నాం.ఈ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎం.ఆర్..జయరాం, శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కి , భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుల శ్రీ సాయి లోకేష్ గారికి , తెలుగు దేశం పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు , జనసేన సేన పార్టీ రాయలసీమ సమన్వయకర్త శ్రీ మతి దారం అనితా మరియు రాష్ట్ర వ్యాప్తగా ఉన్నటువంటి కులసంఘాల నాయకులు , కదిరి నియోజక వర్గం రాయల్ పీపుల్స్ ఫ్రంట్ కన్వీనర్లకు,యూత్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారని.లక్ష్మణ కుటాల,రాయల్ పీపుల్స్ ఫ్రంట్ రాయలసీమ యూత్ వింగ్ కన్వీనర్,శ్రీ సత్య సాయి జిల్లా.ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు వినతిపత్రం

**పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు వినతిపత్రం**

కదిరి, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ

పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని వినతి పత్రం అందజేసిన ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రటరీ శివశంకర్. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే బకాయిలను విడుదల చేయాలని ఎమ్మెల్యేను కోరిన సెక్రటరీ.సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ .ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు సంబంధించిన పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని శనివారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ సెక్రెటరీ శివశంకర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



కందికుంట వెంకటప్రసాద్ కు ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా కార్యదర్శి శివ శంకర్ గారు మాట్లాడుతూ గత,ప్రస్తుత ప్రభుత్వాలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని కళాశాలలో పనిచేసే సిబ్బంది వారి కుటుంబాలు కూడా సంస్థలపై ఆధారపడి ఉంటాయన్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత రెండు సంవత్సరాలకు సంబంధించి కేవలం ఒకటిన్నర క్వార్టర్స్ ఫీజు రియంబర్స్మెంట్ మాత్రమే విడుదల అయ్యిందని ఇంకా ఆరున్నర క్వార్టర్స్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని దీంతో కళాశాలలను నడపలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం మూడు క్వార్టర్లు పెండింగ్ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి బకాయిలను విడుదల చేయాలన్నారు. బకాయిలు విడుదల చేయని పక్షంలో ఇలాంటి పరిస్థితి కొనసాగితే అధ్యాపకుల జీతాల చెల్లింపులు, విద్యా నాణ్యత పరిరక్షణ, కళాశాల నిర్వహణ వంటి అంశాలు తీవ్ర ప్రభావితం అయ్యే ప్రమాదం పొంచి ఉండే అవకాశం లేకపోలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రైవేట్ డిగ్రీ కళాశాలల దుస్థితిని ఆలోచించి తక్షణమే బకాయిలను విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్లు అప్పులు చేసి అధ్యాపకులకు జీతాలు చెల్లిస్తున్న దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ స్పందించి మా సమస్యలను పరిష్కారం చేయాలని ఉమ్మడి జిల్లా సెక్రెటరీ శివశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్లు, అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ, క్యాన్సర్, సీసనల్ వ్యాధులు, లింగవివక్షత లపై విద్యార్థులకు అవగాహనా సదస్సు :డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ

**సోమల,ఫిబ్రవరి7 అక్షర కృష్ణ**



మండలం లోని పెద్ద ఉప్పర పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి ఆదేశాల మేరకు హెచ్. ఎమ్. లోకేశ్వరి మరియు స్థానిక పీ హెచ్. సి. వైద్యులు డాక్టర్ బాలాజీ ఎమ్. పీ. హెచ్. ఈ. ఓ. ఉదయ్ భాస్కర్, పర్యవేక్షకులు చంద్రమ్మ, సురేంద్ర రెడ్డిల ఆధ్వర్యంలో కుష్టువ్యాధి, క్యాన్సర్,సీసనల్ వ్యాధులు, నులిపురుగులు నిర్ములన, లింగవివక్షతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ మాట్లాడుచు కుష్టువ్యాధి ఒక బాక్టీరియా వల్ల వస్తుందని, శరీరం పైన చర్మం మీద స్పర్శ, నొప్పి, నవ్వ లేని మచ్చలు ఉంటే అవి కుష్టువ్యాధి కావచ్చని అటువంటి మచ్చలు ఉంటే తొలిదసలోనే గుర్తించి చికిత్స పొందాలని అన్నారు. క్యాన్సర్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా క్యాన్సర్ వ్యాధి జన్యు పరిణామము ల వల్ల, కాలుష్యం వల్ల, అతి నీల లోహిత కిరణాలు వల్ల, సరైన జీవన శైలి లేకపోవడం వల్ల, ఆహార అలవాట్లు సరైనవి లేక పోవడం వల్ల, కొన్ని రకాల వైరస్ అంటు వల్ల వస్తాయని అన్నారు. కావున ప్రతీ రోజు యోగ, ఆసనాలు, వాకింగ్ చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం చేయాలి. కూల్డ్రింక్స్ తక్కువ త్రాగడం, పొగ త్రాగడం, గూట్కా తినడం, మద్యపానం, దుమపానం నిలిపి వేయాలని అన్నారు.తొలి దశ లోనే గుర్తిస్తే చికిత్స సులభం అన్నారు. కాలానుగుణ వ్యాధులు ఐన మలేరియా, డెంగీ, చీకున్ గణ్య, ఫైలేరియా, టైఫాయిడ్, అతిసార, కళ్ల కలగ, డీసెంత్రి వంటి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి అన్నారు. పిల్లలలో రక్తహీనత నివారణ కు ప్రతీ గురువారం మధ్యాహ్నం ఐరెన్ మాత్రలు ఇస్తున్నారు. రోజు రాగి జావ, బెల్లం చెక్కిలు, కోడి గుడ్డు , సంవత్సరము లో రెండు సార్లు నులిపురుగులు నిర్ములన కు ఆల్బండాజోలు మాత్రలు ఇస్తున్నామని అన్నారు. బాలికల సంరక్షణ లో భాగంగా భేటీ బచ్చావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నాదని అన్నారు. అనంతరం చేతుల శుభ్రత లోని ఆరు దశలను చేసి చూపించి విద్యార్థులు చే చేయించారు. కరపత్రాలు ఆవిష్కరణ చేసి పంపిణీ చేశారు. అనంతరం నినాదలు చేస్తూ ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజనం విద్యార్థులు తో కలసి సహాపంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ, హెచ్. ఎమ్. లోకేశ్వరి, ఎమ్. పీ. హెచ్. ఈ. ఓ. ఉదయ్ భాస్కర్, మహిళా పర్యవేక్షకులు చంద్రమ్మ, సురేంద్ర రెడ్డి, ఏ. ఎన్. ఎమ్. హేమావతి, ఆశాకార్యకర్తలు కళావతి, శాంతమ్మ, వరలక్ష్మి, అటెండర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణి చేసిన రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

ధర్మవరం నియోజకవర్గంలోని రా వులచెరువు గ్రామంలో నిర్వహించిన పట్టాదార్ పాస్బుక్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతుల భూమి హక్కులకు భద్రత కల్పించడంలో పట్టాదార్ పాస్బుక్స్ కీలకమైన పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా మంత్రి గారు పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత తీసుకురావడం, రికార్డుల స్పష్టత కల్పించడం, అలాగే రైతులకు సకాలంలో రుణాలు మరియు ప్రభుత్వ పథకాలు అందేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 851 పట్టాదార్ పాస్బుక్స్ను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."రైతుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యం. భూమిపై స్పష్టమైన హక్కులు ఉంటేనే రైతు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలడు" అన్న భావనకు ఈ కార్యక్రమం నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.



# శ్రీశైలం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం



**ఉండవల్లి,ఫిబ్రవరి 7 అక్షర కృష్ణ**

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మంత్రి లోకేష్ కు ప్రత్యేక ఆశీర్వచనాలు ఇచ్చారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PAGADALA NAGESWARA RAO, PRINTED AT AKSHARAKRISHNA PRINTERS
H.NO. 5-74, GANGIREDDYPALEM, BELLAMKONDA, GUNTUR, ANDHRA PRADESH -522411., ANDHRA PRADESH, PUBLISHED AT SRI SAI BALAJI RESIDENCY, 3RD FLOOR, FLAT NO.302, NEAR GANGANNAMMATEMPLE, GOLLAPUDI, VIJAYAWADA, KRISHNA DIST-521225, ANDHRA PRADESH, EDITOR : PAGADALA NAGESWARA RAO, CELL : 9491212100